# సాటి మనిషి మేలును కోరుకోవాలి

- అదే కాళోజీకి మనం అందించే ఘన నివాళి
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



ప్రజాకవి కాళోజీ : కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 13(నమస్తే తెలంగాణ): ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారి సేవలను స్మరించుకున్నారు. మహోన్నతమైన తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక గరిమను ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని, గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయమన్నారు. తెలంగాణ సమాజం కోసం వారు పడిన తపన, వారందించిన పోరాట స్ఫూర్తి, మలిదశ ఉద్యమంలో, అనంతర బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఇమిడి ఉన్నదని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కాళోజీ కృషిని, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. తోటి మనిషి క్షేమాన్ని కోరుకోవడం, సబ్బండ వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయడం ద్వారానే వ్యక్తులుగా, ప్రభుత్వాలుగా కాళోజీకి మనం అందించే ఘన నివాళి అని కేసీఆర్ పేర్కొన్నారు.

అక్షరాన్ని ఆయుధంగా మలిచి, మాటల తూటాలతో ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని ధారబోసిన యోధుడు, ప్రజాకవి కాళోజీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కవిగా, రచయితగా సమాజంలోని అన్యాయాలకు, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడుతూ.. రాష్ట్ర సాధనకు పరితపించిన అక్షర తపస్వి కాళోజీ నారాయణరావు అని తెలిపారు. పలుకుబడుల భాష కావాలని ఎలుగెత్తి చాటిన మహనీయుడు కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా కేసీఆర్ నిర్వహించారని పేర్కొన్నారు. వైద్య విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టారని, వరంగల్‌లో సుందరమైన కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించారని గుర్తుచేశారు. కాళోజీ వర్ధంతి సందర్భంగా వారికి నివాళి అర్పించారు.



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు

# నెరవేరుతున్న కేసీఆర్ 'బంగారు' సంకల్పం

- రేపు యాదగిరిగుట్టలో స్వర్ణ తాపడం పనులకు శ్రీకారం
- విమాన గోపురానికి పసిడి రేకుల అమరిక
- 60 కేజీలతో తిరుపతి తరహాలో స్వర్ణకవచం!
- నాడు కేసీఆర్ నిశ్చయం.. కేజీ 16 తులాల బంగారు విరాళం
- భక్తుల చందాలతో దేవస్థానం కార్యాచరణ



యాదాద్రి భువనగిరి, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు కల నెరవేరబోతున్నది. సుందర ఆలయం త్వరలో కొత్త రూపు సంతరించుకోనున్నది. దేవాలయ విమానం గోపురం స్వర్ణమయం కానున్నది. తొలి విడతలో ఈ నెల 15న గోపురానికి బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం చుట్టనున్నది.

## చారిత్రకం.. ఆలయ పునర్నిర్మాణం

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు పట్టించుకోలేదు. కానీ స్వరాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ యావత్ దేశం అబ్బురపడేలా యాదగిరిగుట్టను రూ.1200 కోట్లతో పునర్నిర్మాణం చేశారు. ఆలయ గోపురాలు, మాఢవీధులు, ప్రాకారాలు, గర్భగుడి, ధ్వజస్తంభం, శివాలయం, క్యూలైన్లు, ప్రసాదం వంటశాల, పుష్కరిణి, యాగశాల నిర్మించారు. కొండపైన విష్ణుపుష్కరిణి, కొండ దిగువన లక్ష్మీపుష్కరిణి, స్వామివారి తెప్పోత్సవం కోసం గండిచెరువు, కల్యాణకట్ట, దీక్షాపరుల మంటపం, నిత్యాన్నదాన సత్రం, సత్యనారాయణ స్వామి వ్రతమంటపం, ఆర్టీసీ, దేవస్థానం బస్టాండులు, గుట్ట చుట్టూ రెండు ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టారు.

## సిరిమెరుపుల వెలుగులు

ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయ దివ్య విమాన గోపురాన్ని బంగారంతో తాపడం చేయాలని కేసీఆర్ భావించారు. 2022 సెప్టెంబర్ 20న కుటుంబ సమేతంగా దర్శించుకుని కేజీ 16 తులాల బంగారం స్వామివారికి విరాళంగా అందించారు. మొత్తం 127 కేజీల బంగారు తాపడం కోసం రూ.65 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రధానాలయ దివ్య విమాన గోపురానికి బంగారు తాపడం కోసం విరాళాలు ఇవ్వాలని గతంలోనే కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు, భక్తులు స్వామివారికి పసిడిని సమర్పించారు.

## ధర్మదాతలు.. దండిగా విరాళాలు

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ విమాన గోపురం స్వర్ణమయం కానుంది. ఇందుకు సంబంధించిన డిజైన్‌ను అధికారులు ఖరారు చేశారు. తాపడం పనులకు 60 కేజీల బంగారం అవసరమని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు దాతల నుంచి విరాళాల ద్వారా 12 కిలోల బంగారం, రూ.21 కోట్ల నగదు చేకూరినట్టు అధికారులు చెబుతున్నారు. అదే విధంగా స్వామివారికి భక్తులు సమర్పించిన 2,300కేజీల వరకు వెండి, ఆలయ బ్యాంకు ఖాతాలో విరాళాలు ఉన్నాయి. వీటితో పాటు భక్తుల నుంచి విరాళాలు ద్వారా మిగతా బంగారాన్ని సమకూర్చనున్నారు. ఇక కానుకలు అందించేందుకు ఆన్‌లైన్ సదుపాయం కూడా ఉందని, భక్తులు సహకరించాలని ఈవో భాస్కర్‌రావు కోరారు.

## నాటి ఒప్పందం.. నేడు సాకారం

ప్రభుత్వం గతంలోనే చెన్నైలోని మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు స్వర్ణ తాపడం పనులను అప్పగించింది. స్వర్ణ తాపడం కూలి పనులకు అవసరమైన రూ.7 కోట్ల మొత్తాన్ని దేవస్థానం చెల్లించనున్నది. స్వామివారి ప్రధానాలయ విమాన గోపురం 10,500 ఎస్ఎఫ్టీల మేరకు ఉంది. ఇప్పటికే రాగి రేకుల పని పూర్తి కావడంతో వీటికి బంగారు తాపడం చేపట్టి, విమాన గోపురానికి అమర్చనున్నారు. గోపురం కోసం తయారు చేసిన దేవతల విగ్రహాలతో కూడిన రాగి రేకులను అక్టోబర్‌లో ఆలయ అధికారుల పర్యవేక్షణలో చైన్నైకు తరలించారు. ఇటీవల సుదర్శన చక్రంలో నుంచి చక్ర ఆళ్వార్లను కలశంలోకి ఆహ్వానించే మహా కళావరోహణం నిర్వహించారు. ఈ నెల 15న దివ్య విమాన గోపురానికి స్వర్ణ తాపడం రేకులు అమర్చే ఘట్టానికి శ్రీకారం చుట్టనున్నారు. 2025 ఏడాది ఫిబ్రవరి నాటికి తాపడం అమరిక పనులు పూర్తి చేయనున్నారు. అదే నెల 26న మహా సంప్రోక్షణ చేపట్టే అవకాశం ఉంది.

# తెలంగాణ, ఏపీలో రెండు రోజులు వర్షాలు

- తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం
- హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాల వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 13( నమస్తే తెలంగాణ): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రరూపం దాల్చుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అల్పపీడనం ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వెంట కేంద్రీకృతమై ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో తేలికపాటి జల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని చెప్పారు. రాష్ట్రంలో పగటి పూట వాతావరణం పొడిగా ఉంటున్నదని, సాయంత్రానికి చల్లబడి పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని వాతావరణంలో స్వల్ప మార్పులు ఉంటాయని వివరించారు. వర్ష సూచనతో వరి కోతలు, వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అధికారులు సూచించారు.

అమ్మో చలి.. జాగ్రత్త మరి

తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోయి, కొన్ని చోట్ల 15 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో 14 డిగ్రీలు రికార్డయింది. చలితీవ్రత పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో గరిష్ఠంగా ఖమ్మంలో 34డిగ్రీలు, నిజామాబాద్‌లో 33.4డిగ్రీలు నమోదైంది.


HDFC BANK

We understand your world

## బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

| క్ర. సం. | లోన్/రిఫరెన్స్ సం. | రుణగ్రహీత పేరు | రుణం తేది | ఋణం (రూ.) | వేలం జరుగు ప్రదేశం | వేలం జరుగు తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | 74668567 | ప్రియాంక అశోక్ పవార్ | 08-11-23 | 181000 | 0021-లక్డీకాపూల్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 2 | 73591443 | శ్రీనివాస్ డి | 29-06-22 | 69971 | 0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 3 | 73840410 | MD సోహైల్ అహ్మద్ ఖాన్ | 30-11-22 | 157000 | 0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 4 | 75178083 | సిరసాల శ్రీనివాసులు | 20-04-24 | 63100 | 0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 5 | 73620354 | మహ్మద్ అబ్దుల్ అజీజ్ | 19-07-22 | 25000 | 0365-మెహదీపట్నం-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 6 | 74213026 | శ్రీనివాస్ కోడూరి | 20-05-23 | 154000 | 0375-హన్మకొండ-వరంగల్ | 26-11-2024 3.30 PM |
| 7 | 74415286 | మల్యాల నరేష్ | 31-07-23 | 36200 | 0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 8 | 74435112 | సుద్దాల రాజశేఖర్ రెడ్డి | 05-08-23 | 34000 | 0518-కరీంనగర్ | 22-11-2024 3.30 PM |
| 9 | 75045878 | శేఖరమహంతి సాయి చరణ్ | 26-02-24 | 70000 | 0545-హైటెక్ సిటీ-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 10 | 74559967 | బడియాల చంటి | 25-09-23 | 35000 | 0545-హైటెక్ సిటీ-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 11 | 74676835 | బడియాల చంటి | 13-11-23 | 30700 | 0545-హైటెక్ సిటీ-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 12 | 75153286 | కొండాపురం కృష్ణ కుమారి | 12-04-24 | 166400 | 0621-బేగంపేట్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 13 | 74040037 | బొజ్జా శ్రీనివాస్ రెడ్డి | 06-03-23 | 167000 | 0642-S R నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 14 | 73910168 | పొందుగుల సుజని | 03-01-23 | 111000 | 0642-S R నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 15 | 75142437 | కల్లూరి భూపేష్ | 08-04-24 | 24900 | 0642-S R నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 16 | 75257239 | వంశీ భరత్ రంగినేని | 20-05-24 | 780600 | 0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 17 | 73175007 | కుంట భూమా రెడ్డి | 11-08-21 | 173000 | 0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 18 | 74390533 | వంశీ భరత్ రంగినేని | 21-07-23 | 40300 | 0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 19 | 74179633 | వరధరాజన్ శాంతికుమార్ స్నేహలత | 09-05-23 | 547000 | 0700-బాలానగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 20 | 75194682 | పి ప్రభాకర్ రెడ్డి | 26-04-24 | 209400 | 0700-బాలానగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 21 | 73855768 | మాచనూరు శ్రీనివాసులు | 07-12-22 | 17400 | 0700-బాలానగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 22 | 74445373 | శ్రీకాంత్ కుమార్ దండా | 09-08-23 | 56000 | 0743-మంచిర్యాల | 22-11-2024 3.30 PM |
| 23 | 75287113 | పి బనేష్ | 27-05-24 | 47000 | 0743-మంచిర్యాల | 22-11-2024 3.30 PM |
| 24 | 74514722 | మదారపు కమలాకర్ రావు | 06-09-23 | 520000 | 0811-రామచంద్రపురం-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 25 | 75296018 | షేక్ ఇమ్రాన్ | 29-05-24 | 235000 | 0813-సంగారెడ్డి | 22-11-2024 3.30 PM |
| 26 | 74337632 | జొన్నాడ రాజు | 04-07-23 | 47000 | 0813-సంగారెడ్డి | 22-11-2024 3.30 PM |
| 27 | 74385138 | ధన్నారం రామకృష్ణ | 21-07-23 | 32000 | 0813-సంగారెడ్డి | 22-11-2024 3.30 PM |
| 28 | 74737586 | చెన్నుపల్లి డేవిడ్ రాజు | 07-12-23 | 74000 | 0968-గచ్చిబౌలి-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 29 | 450761282 | వేముల ప్రవీణ్ | 19-08-21 | 146000 | 0982-నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 30 | 75327763 | బస్సీ గోపాల్ | 07-06-24 | 94500 | 0982-నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 31 | 74449594 | వొద్దం సుమలత | 10-08-23 | 80000 | 0982-నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 32 | 74482718 | సుస్మిత ఉడుముల | 24-08-23 | 76000 | 0982-నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 33 | 74709571 | యాటా రాజేందర్ రెడ్డి | 28-11-23 | 517000 | 1021-మియాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 34 | 73214397 | స్మిత వి | 04-09-21 | 501000 | 1021-మియాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 35 | 74576646 | సెంథిల్‌కుమార్ ఎ | 03-10-23 | 225000 | 1021-మియాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 36 | 73664940 | ప్రేమానంద రౌత్ | 20-08-22 | 36000 | 1021-మియాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 37 | 75333670 | దండి శ్రీలక్ష్మి | 10-06-24 | 949000 | 1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 38 | 75396393 | కొత్తోజు శ్రవణ్ కుమార్ | 02-07-24 | 161000 | 1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 39 | 74272649 | బీర్ల నిఖిల్ | 09-06-23 | 265000 | 1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 40 | 74398643 | నారు వేంకటేశ్వర నాయుడు | 25-07-23 | 106700 | 1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 41 | 73227273 | వేణు మన్నె | 14-09-21 | 91000 | 1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 42 | 74414664 | నారు వేంకటేశ్వర నాయుడు | 31-07-23 | 74000 | 1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 43 | 74566559 | బొక్కా దుర్గా ప్రసాద్ | 27-09-23 | 25000 | 1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 44 | 75150844 | రమణ రెడ్డి గడ్డం | 12-04-24 | 299700 | 1042-ఉప్పల్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 45 | 75151119 | రమణ రెడ్డి గడ్డం | 12-04-24 | 214900 | 1042-ఉప్పల్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 46 | 75271076 | సయ్యద్ రఫతుల్లా | 21-05-24 | 85000 | 1043-వనస్థలిపురం-ఎల్ బి నగర్ - హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 47 | 75192537 | వడిజే అనిల్ | 26-04-24 | 102000 | 1378-బోయినపల్లి-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 48 | 75302797 | మహ్మద్ అలీ ఫర్హాన్ | 31-05-24 | 1434000 | 1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 49 | 74726141 | మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ | 04-12-23 | 700000 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 50 | 75023291 | మహమ్మద్ షోయబ్ పాషా | 16-02-24 | 693000 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 51 | 73997372 | మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ | 15-02-23 | 660000 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 52 | 75022702 | మహమ్మద్ షోయబ్ పాషా | 17-02-24 | 639400 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 53 | 74849327 | సాదియా బరేరా | 19-01-24 | 208000 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 54 | 74147295 | మోయిన్ షరీఫ్ | 27-04-23 | 54800 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 55 | 73362790 | సయ్యద్ అక్రమ్ షరీఫ్ | 27-12-21 | 46300 | 1625-సంతోష్ నగర్-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 56 | 75400281 | సయ్యద్ ఒబైద్ | 03-07-24 | 515000 | 1628-విద్యానగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 57 | 74052403 | ఉర్సు భాస్కర్ | 13-03-23 | 36000 | 1628-విద్యానగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 58 | 75227044 | సయ్యద్ సాదిక్ అలీ | 10-05-24 | 1371400 | 1629-షేక్‌పేట్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 59 | 75209046 | సయ్యద్ సాదిక్ అలీ | 03-05-24 | 1126400 | 1629-షేక్‌పేట్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 60 | 73233851 | సాంబ వీణా | 17-09-21 | 502000 | 1629-షేక్‌పేట్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 61 | 74453711 | తాడూరి నరేందర్‌రెడ్డి | 11-08-23 | 233000 | 1634-సిద్దిపేట | 25-11-2024 3.30 PM |
| 62 | 74162851 | బైరోజు ప్రవీణ్ కుమార్ | 03-05-23 | 227000 | 1634-సిద్దిపేట | 25-11-2024 3.30 PM |
| 63 | 74468226 | పోలోజు సాయికుమార్ | 19-08-23 | 28000 | 1642-కోదాడ | 22-11-2024 3.30 PM |
| 64 | 74509736 | దుర్సెట్టి మహేష్ | 05-09-23 | 71000 | 1982-సిరిసిల్ల | 25-11-2024 3.30 PM |
| 65 | 73616573 | ఒగ్గు ప్రశాంత్ | 16-07-22 | 69000 | 1982-సిరిసిల్ల | 25-11-2024 3.30 PM |
| 66 | 74226068 | దుర్గా ప్రసాద్ బండి | 25-05-23 | 342000 | 1990-హయత్‌నగర్-హయత్‌నగర్ | 25-11-2024 3.30 PM |
| 67 | 75031010 | శ్రీరామ్ నామని | 19-02-24 | 320000 | 1990-హయత్‌నగర్-హయత్‌నగర్ | 25-11-2024 3.30 PM |
| 68 | 74634967 | పి యాదమ్మ | 26-10-23 | 24100 | 1990-హయత్‌నగర్-హయత్‌నగర్ | 25-11-2024 3.30 PM |
| 69 | 74284971 | మహమ్మద్ ముజఫర్ అలీ | 14-06-23 | 490000 | 1998-విజయ్ నగర్ కాలనీ -హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 70 | 74824413 | మహమ్మద్ గజన్ఫర్ అలీ | 09-01-24 | 423000 | 1998-విజయ్ నగర్ కాలనీ -హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 71 | 74394502 | మహమ్మద్ ముజఫర్ అలీ | 24-07-23 | 165000 | 1998-విజయ్ నగర్ కాలనీ -హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 72 | 74858803 | చింటూ రమణ | 23-01-24 | 102000 | 2019-కొండాపూర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 73 | 74856304 | షేక్ సిద్దిక్ అహ్మద్ | 22-01-24 | 67300 | 2019-కొండాపూర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 74 | 75061048 | షేక్ షమీమ్ పాషా | 02-03-24 | 323000 | 2023-కుషాయిగూడ-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 75 | 75284268 | పెరిమళ్ల ఆశాజ్యోతి | 24-05-24 | 91100 | 2023-కుషాయిగూడ-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 76 | 74470934 | విస్లావత్ కృష్ణ | 21-08-23 | 80000 | 2023-కుషాయిగూడ-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 77 | 75384851 | తోపరపు ప్రశాంత్ | 28-06-24 | 51900 | 2073-శేరిలింగంపల్లి-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 78 | 75266066 | ప్రసాద్ కొమ్ము | 21-05-24 | 100500 | 2081-మిర్యాల్‌గూడ | 22-11-2024 3.30 PM |
| 79 | 74478091 | బుట్టి రామదేవి | 23-08-23 | 50000 | 2084-రామగుండం | 25-11-2024 3.30 PM |
| 80 | 74462642 | బీధర్ దర్ దిగంబర్ | 17-08-23 | 39000 | 2243-జహీరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 81 | 74443338 | ఏదులపల్లి బస్వరాజ్ | 09-08-23 | 31000 | 2243-జహీరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 82 | 74457217 | గోదాల్ అరవింద్ | 16-08-23 | 69900 | 2276-భైంసా | 25-11-2024 3.30 PM |
| 83 | 75053859 | ఎల్ మోహన్ | 29-02-24 | 120000 | 2302-జడ్చెర్ల | 22-11-2024 3.30 PM |
| 84 | 74150648 | మహేశ్ పరుచూరు | 28-04-23 | 861000 | 2398-సనత్ నగర్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 85 | 75017196 | ఏచూరి నంద కిషోర్ | 14-02-24 | 688900 | 2398-సనత్ నగర్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 86 | 74470359 | వెంకట్ రావు సూరపనేని | 19-08-23 | 289000 | 2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 87 | 74674982 | కటుమల విజయ్ బాబు | 10-11-23 | 64000 | 2641-పాల్వంచ | 22-11-2024 3.30 PM |
| 88 | 75019532 | పోగుల అనీల్ | 15-02-24 | 78400 | 2949-వేములవాడ | 26-11-2024 3.30 PM |
| 89 | 74457403 | వెంకట అప్పారావు రామిశెట్టి | 14-08-23 | 69700 | 3016-హుజూర్‌నగర్ | 25-11-2024 3.30 PM |
| 90 | 74426419 | గుడారి శివరాజు | 03-08-23 | 113700 | 3180-బాన్సువాడ | 25-11-2024 3.30 PM |
| 91 | 73869705 | షేక్ ఖాసీం | 14-12-22 | 54000 | 3180-బాన్సువాడ | 25-11-2024 3.30 PM |
| 92 | 74462281 | గులా గంగారాం | 17-08-23 | 32800 | 3180-బాన్సువాడ | 25-11-2024 3.30 PM |
| 93 | 74705916 | జి నరేష్ కుమార్ | 24-11-23 | 473000 | 3328-నారాయణపేట | 22-11-2024 3.30 PM |
| 94 | 75298973 | ఉమా మహేశ్వర రావు AV | 30-05-24 | 141200 | 3611-మణికొండ-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 95 | 75343483 | ఉమా మహేశ్వర రావు AV | 14-06-24 | 69000 | 3611-మణికొండ-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 96 | 75323785 | ఉమా మహేశ్వరరావు AV | 06-06-24 | 67000 | 3611-మణికొండ-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 97 | 75261188 | పొన్నెగంటి నిర్మల జ్యోతి | 20-05-24 | 115000 | 3947-జయభేరి ఎన్‌క్లేవ్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 98 | 75077719 | జీకేష్ ముదావత్ | 11-03-24 | 50000 | 3947-జయభేరి ఎన్‌క్లేవ్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 99 | 73120070 | సామితా పాల్ | 09-07-21 | 35000 | 3947-జయభేరి ఎన్‌క్లేవ్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 100 | 75316697 | పోకల శ్రీనివాసరావు | 04-06-24 | 44700 | 3949-నిజాంపేట-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 101 | 74523519 | పోలోజు శ్రావణ్ కుమార్ | 11-09-23 | 166000 | 4111-హస్తినాపురం-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 102 | 75293996 | షేక్ షఫీయుద్దీన్ | 28-05-24 | 144000 | 4146-గాంధీ చౌక్-ఖమ్మం | 25-11-2024 3.30 PM |
| 103 | 74141689 | భుక్య ఇందిర | 25-04-23 | 1885000 | 4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 104 | 75164319 | శశాంక్ ఏయిటిపాముల | 19-04-24 | 1128600 | 4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 105 | 74226454 | భుక్య ఇందిర | 25-05-23 | 1080000 | 4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 106 | 73897262 | అడపా వెంకటరవికిరణ్ | 28-12-22 | 203000 | 4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 107 | 75387241 | టి యాదయ్య | 29-06-24 | 187600 | 4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 108 | 75273127 | చంద్రమౌళి వేముల | 22-05-24 | 97000 | 4195-యూనివర్సిటీ రోడ్-వరంగల్ | 22-11-2024 3.30 PM |
| 109 | 74484185 | కోడపర్తి ప్రకాష్ | 25-08-23 | 28500 | 4205-ములుగు రోడ్ - వరంగల్ | 26-11-2024 3.30 PM |
| 110 | 74469871 | కల్లా వికాస్ | 19-08-23 | 45000 | 4216-హైటెక్ సిటీ 2-హైదరాబాద్ | 22-11-2024 3.30 PM |
| 111 | 75252677 | ఆశా పీరం | 17-05-24 | 687800 | 4236-నారాయణగూడ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 112 | 75192571 | పార్శినేని అంజలి | 26-04-24 | 465000 | 4250-శ్రధనంద్ గంజ్ నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 113 | 74455429 | మేడోళ్ల రాజ్ కుమార్ | 14-08-23 | 73800 | 4250-శ్రధనంద్ గంజ్ నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 114 | 74642102 | మేడోళ్ల రాజ్ కుమార్ | 30-10-23 | 32000 | 4250-శ్రధనంద్ గంజ్ నిజామాబాద్ | 22-11-2024 3.30 PM |
| 115 | 73219996 | కిరణ్ కుమార్ చింతకింది | 08-09-21 | 554000 | 4262-రామంతపూర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 116 | 73163888 | కుడమటి సునీల్ | 05-08-21 | 105000 | 4262-రామంతపూర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 117 | 73747875 | బుస్సా గోపి | 10-10-22 | 44000 | 4262-రామంతపూర్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 118 | 73204047 | లగూడు రాము | 31-08-21 | 411000 | 4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 119 | 73514391 | ముసునూరి నీలిమా దేవి | 07-05-22 | 110000 | 4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 120 | 75011915 | సయ్యద్ అహమ్మద్ దుఫైల్మొహమ్మద్ | 13-02-24 | 33800 | 4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్ | 25-11-2024 3.30 PM |
| 121 | 75260987 | బత్తుల అజయ్ కుమార్ | 20-05-24 | 233000 | 4298-చంపాపేట్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 122 | 75177914 | మహమ్మద్ ఇబ్రహీం ఖలీల్ | 20-04-24 | 324200 | 4299-సన్‌సిటీ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 123 | 73203219 | టి బుచ్చి బాబు | 27-08-21 | 102000 | 4299-సన్‌సిటీ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 124 | 75270000 | MD మహమ్మద్ ఖాన్ | 21-05-24 | 69700 | 4299-సన్‌సిటీ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 125 | 74466366 | నాగునూరి ప్రమేష్ | 18-08-23 | 32000 | 4342-భాగత్‌నగర్ కరీంనగర్ | 22-11-2024 3.30 PM |
| 126 | 75238833 | జీనా రాథోర్ | 14-05-24 | 251000 | 4343-కొంపల్లి-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 127 | 74675747 | మేకల మోహన్ కృష్ణ | 10-11-23 | 12400 | 4348-కళ్యాణ్ నగర్ హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 128 | 75279942 | కాసోజు మోహన్ | 24-05-24 | 144600 | 4380-కల్వకుర్తి | 25-11-2024 3.30 PM |
| 129 | 74467079 | పెదాపురం యాదమ్మ | 18-08-23 | 85000 | 4389-జోగిపేట | 26-11-2024 3.30 PM |
| 130 | 74466781 | చాకలి అనిల్‌కుమార్ | 18-08-23 | 80000 | 4921-బైపాస్ రోడ్ సంగారెడ్డి | 22-11-2024 3.30 PM |
| 131 | 74351914 | భానూర్ సందీప్‌కుమార్ | 10-07-23 | 30000 | 4921-బైపాస్ రోడ్ సంగారెడ్డి | 22-11-2024 3.30 PM |
| 132 | 74496474 | దాసరి సునీల్ | 01-09-23 | 55700 | 5621-మోత్కూర్ | 26-11-2024 3.30 PM |
| 133 | 75325096 | గాయం రవి | 06-06-24 | 329500 | 5947-ప్రగతి నగర్ రోడ్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 134 | 75281769 | గాయం రవి | 24-05-24 | 116000 | 5947-ప్రగతి నగర్ రోడ్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 135 | 73682804 | ఎం సాయినాథ్ | 30-Aug-22 | 525000 | 5951-బాలాపూర్-హైదరాబాద్ | 27-11-2024 3.30 PM |
| 136 | 74378100 | శివ కుమార్ కెంద్యాల | 18-07-23 | 144000 | 5951-బాలాపూర్-హైదరాబాద్ | 27-11-2024 3.30 PM |
| 137 | 75124974 | గార యాకయ్య | 30-03-24 | 40600 | 6462-మణుగూరు | 26-11-2024 3.30 PM |
| 138 | 75279664 | రాసపల్లి అర్జున్ | 24-05-24 | 169800 | 6526-ఎర్రం మంజిల్-హైదరాబాద్ | 27-11-2024 3.30 PM |
| 139 | 74527585 | సయ్యద్ మొహియుద్దీన్ | 12-09-23 | 200800 | 6811-ఉప్పర్‌పల్లి-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 140 | 75326572 | అరవింద్ సంక్లా | 06-06-24 | 522700 | 6935-కొత్తూరు | 25-11-2024 3.30 PM |
| 141 | 74195067 | సురగని ఏడుకొండలు | 15-05-23 | 60000 | 7286-సూరారం-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 142 | 73797841 | కస్తాల రమణమూర్తి | 09-11-22 | 70000 | 7954-పంచవటి కాలనీ-మణికొండ-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 143 | 74469441 | గోగా కిరణ్ | 19-08-23 | 55000 | 8045-సోమాజిగూడ-హైదరాబాద్ | 27-11-2024 3.30 PM |
| 144 | 74463990 | నూక సైదులు | 17-08-23 | 247000 | 9018-నక్రేకల్ | 26-11-2024 3.30 PM |
| 145 | 73981685 | శ్యామ్ దేవభక్తుని | 07-02-23 | 112800 | 9383-నానక్ రాంగూడ -హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 146 | 74459227 | షేక్ పెద సలీంబాబు | 16-08-23 | 32000 | 9383-నానక్ రాంగూడ -హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 147 | 462852154 | అయాజ్ మెహమూద్ | 06-05-24 | 305000 | 9395-టోలిచౌకి-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 148 | 75315918 | సల్ల కళ్యాణి | 04-06-24 | 108100 | 9429-డైరీ ఫామ్ రోడ్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |
| 149 | 74429545 | ఓంకార్ శివకుమార్ బాబ్నే | 04-08-23 | 27000 | 9429-డైరీ ఫామ్ రోడ్-హైదరాబాద్ | 26-11-2024 3.30 PM |

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్డు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 14-11-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్